

# దేవుని దివ్య దేవాలయము మరియు నీవు!

అమేజింగ్ ఫ్యాక్ట్స్

కరపత్రములు

మిమ్మల్ని ప్రభావితము చేయు వాస్తవ సత్యములు

**ఒక** అద్భుతమైన వాస్తవ సత్యము : మొత్తం 402 ఎకరాల స్థలంలో, కంబోడియాలో ప్రపంచంలోనే అతిపెద్ద ఆరాధన స్థల ప్రాంగణమైన యాంగ్‌కర్ వాట్ ఉంది. మొదట హిందూ దేవాలయంగా నిర్మించబడిన ఇది పన్నెండవ శతాబ్దం చివరి నాటికి బౌద్ధ ఆరాధన కేంద్రంగా మారింది. అయితే, నేడు, ఇది పర్యాటక ఆకర్షణ కంటే కొంచెం ఎక్కువ.

వేల సంవత్సరాల క్రితం, మరొక ఆలయం నిర్మించబడింది – కాని అది దేవుని చేతితో నేరుగా అందించబడిన నమూనాను ఉపయోగించి నిర్మించబడింది. వాగ్దాన దేశంలోనికి ప్రవేశించే ముందు అరణ్యంలో తిరుగుతున్నప్పుడు దేవుడు తన హెబ్రీ ప్రజలతో నివసించే ఒక వెంటబెట్టుకొని పోయే ప్రత్యక్ష గుడారాన్ని నిర్మించటానికి ఈ ప్రణాళికలు మోషేకు ఇవ్వబడ్డాయి. తరువాత, యెరూషలేములో శాశ్వత ఆలయ నిర్మాణానికి ప్రభువు మార్గనిర్దేశం చేశాడు, ఇది ఒకటి కంటే ఎక్కువసార్లు నాశనం చేయబడింది మరియు పునర్నిర్మించబడింది.

నేడు యెరూషలేములోని ఆలయం లేనప్పటికీ, ఈ చివరి దినాల్లో నివసించే ప్రజలకు ఇది ఒక ముఖ్యమైన సందేశాన్ని అందిస్తుంది. ఆశ్చర్యకరంగా, పురాతన ప్రత్యక్ష గుడారము యొక్క నిర్మాణం, సేవలు, యాజకులు మరియు ఉపకరణములు కూడా మానవ జాతిని కాపాడటానికి మరియు మన ప్రపంచాన్ని నాశనం చేస్తున్న పాపపు ముడతను ఎప్పటికీ లేకుండ తొలగించడానికి దేవుని వివరణాత్మక ప్రణాళికలను వెల్లడిస్తాయని కొద్దిమంది క్రైస్తవులకు మాత్రమే తెలుసు. దీనిని ఇప్పుడు నిశితంగా పరిశీలిద్దాం ...

## ప్రత్యక్ష గుడారము గురించి బైబిలు ఆధారిత ఐదు వాస్తవ సత్యములు ఇక్కడున్నాయి!

### 1 భూసంబంధమైన ప్రత్యక్ష గుడారము ఒక నమూనా (ప్రతిరూపము)నై యున్నది

పురాతన హెబ్రీ ప్రత్యక్ష గుడారము పరలోకంలో ఉన్న దేవుని ఆలయానికి నమూనా లేక ప్రతిరూపం అని మీకు తెలుసా? (హెబ్రీయులకు 8:2, 5 చూడండి.) అంతర్జాతీయ సంక్షోభం ఎదురయ్యే సమయంలో రాష్ట్రపతి భవన్‌లో నుండి లేదా అమెరికాలోని వైట్‌హౌస్‌లో నుండి మిలిటరీ సైనిక దళాలను నిర్దేశించడానికి ప్రెసిడెంటుకు “సమాచార ప్రసార గది” ఉన్నట్లే, ఈ పరలోకపు ఆలయం ఒక ఆజ్ఞ జారీ చేయు కేంద్రంగా దేవుడు విశ్వమును పర్యవేక్షించే గదిగా పనిచేస్తుంది. (ప్రకటన 7:15 చూడండి) అయితే, అంతకన్నా ఎక్కువగా, పాపం మరియు మరణం యొక్క శాపం నుండి మానవాళిని విమోచించడానికి దేవుడు తన ప్రణాళికను కూడా ఈ ప్రత్యక్ష గుడారము నుండి నిర్వహిస్తున్నాడు.

### 2 ఇది దృష్టాంతముగా వ్యవహరించబడినది

లూసిఫర్ అనే దేవదూత మొదట పాపాన్ని మరియు దాని విధ్వంసక చెడును విశ్వంలోకి తీసుకువచ్చాడు. అతన్ని పరలోకం నుండి తరిమివేసిన తరువాత (ప్రకటన 12:7–9), అతడు భూమికి వచ్చి ఆదాము హవ్వలను దేవునికి వ్యతిరేకంగా తన

తిరుగుబాటులోకి నడిపించాడు, మానవాళిని మరణ శక్తి క్రిందికి తీసుకువచ్చాడు. కానీ సృష్టికర్త తన గొప్ప ప్రేమలో, యేసు క్రీస్తు యొక్క సంపూర్ణ జీవితం మరియు ప్రాయశ్చిత్త బలి ద్వారా మానవ జాతిని విమోచించే మార్గాలను అప్పటికే అమర్చాడు (ఆదికాండము 3:15).

భూమిపై ప్రత్యక్ష గుడారాన్ని నిర్మించమని ప్రభువు హెబ్రీ ప్రజలకు ఆజ్ఞాపించాడు తద్వారా పాప సంక్షోభాన్ని శాశ్వతంగా ఆయన ఎలా అంతం చేస్తాడో వివరించే ఒక మార్గదర్శి వారికి మరియు మనకు ఉంటుంది. "దేవా, నీ మార్గము పరిశుద్ధమైనది (ఇంగ్లీషు బైబిలు ప్రకారము, దేవా, నీ మార్గము పరిశుద్ధ ప్రత్యక్షగుడార స్థలములో ఉన్నది)" (కీర్తన 77:13, హెబ్రీయులకు 9వ అధ్యాయము చూడండి). అవును – ప్రత్యక్ష గుడారము యొక్క ప్రతి సంకేతం పాపం ఎలా ఓడిపోయిందో తెలుపుతుంది!

## 3 దాని బలియర్పణ పద్ధతి యేసుక్రీస్తుకు సూచించబడినది

హెబ్రీయులకు 9:22, "రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదు" అని చెప్పుచున్నది. అందువల్లనే ఆలయ అనుదిన బలియర్పణ వ్యవస్థ ప్రకారం, ఒక ఇంటి అధిపతి ఒక నిర్దోషమైన గొర్రెపిల్లను పాపక్షమాపణ కొరకు లేదా ఆ వ్యక్తి చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవదానికి వధించి చంపాలి. మచ్చలేని నిష్కళంకమైన గొర్రెపిల్ల యేసు పరిపూర్ణ జీవితానికి గుర్తు,

మానవాళిలో పాప విముక్తి కోసం పరిపూర్ణ మెస్సీయా ఏదో ఒక రోజు బలి అవుతాడని ప్రవచనము సూచిస్తుంది. ఆ గొర్రెపిల్ల వధ మన మోక్షాన్ని నెరవేర్చడానికి సిలువపై యేసు మరణాన్ని ముందే సూచించింది.

## 4 దాని ప్రాయశ్చిత్త దినము తీర్పును బయలుపరచును

ప్రత్యక్ష గుడారము వ్యవస్థ యొక్క ప్రాయశ్చిత్త దినం తీర్పు యొక్క గంభీరమైన రోజు. (లేవీయకాండము 23:27 చూడండి.) ప్రతి పాపాన్ని దేవుని ప్రజలు ఒప్పుకొని విడిచిపెట్టాలి, మరియు ఆ కార్యక్రమంలో పాల్గొనడానికి నిరాకరించిన వారు దేవుని పాళెం లేదా శిబిరం నుండి కొట్టివేయబడ్డారు (29వ వచనం). ఆ దినమున, రెండు మేకలు ఎంపిక చేయబడ్డాయి. ఒకటి "యెహోవా పేరట మేక", మరొకటి సాతానుకు గుర్తుగా ఉన్న విడిచిపెట్టే మేక "బలిపశువు" (లేవీయకాండము 16:7, 8). యెహోవా పేరట మేక వధించబడి ప్రజల పాపాలకు ప్రాయశ్చిత్తంగా అర్పించబడింది (9వ వచనం), కానీ బలిపశువును అరణ్యంలోకి నడిపించబడింది, అక్కడ అది పాళెం యొక్క భద్రత లేకుండా బయటే చనిపోతుంది (10వ వచనం). ఈ ఆచారం తుది తీర్పులో రక్షింపబడిన మరియు నశించినవారిని ముందే సూచించింది – వీరు మత్తయి 13:36-43లో యేసు తన ఉపమానంలో బోధించిన గోధుమలు మరియు గురుగులు వంటివారు.

## 5 ఇది నేడు పరలోకములో యేసుక్రీస్తుకు సూచించుచున్నది


హెబ్రీయులకు 9:24, "నిజమైన పరిశుద్ధస్థలమును పోలి హస్తకృతమైన పరిశుద్ధస్థలములలో క్రీస్తు ప్రవేశింపలేదు గాని, యిప్పుడు మనకొరకు దేవుని సముఖమందు కనబడుటకు పరలోకమందే ప్రవేశించెను" అని చెప్పుచున్నది. యేసు పరలోకంలో అతి పరిశుద్ధ స్థలంలోనికి ఎందుకు ప్రవేశించాడు? ప్రాయశ్చిత్త దినం గురించి లేవీయకాండము 16:30లో కనుగొనబడిన భాగం ఇలా స్పష్టం చేస్తుంది : "మీరు యెహోవా సన్నిధిని మీ సమస్త పాపముల నుండి పవిత్రులగునట్లు ఆ దినమున మిమ్ము పవిత్రపరచునట్లు మీ నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయబడెను."

ప్రతి సంవత్సరం ప్రాయశ్చిత్త దినమున, ప్రధాన యాజకుడు, ప్రజల ప్రతినిధిగా, అతి పరిశుద్ధ స్థలంలోనికి ప్రవేశించి, సూచనప్రాయముగా భూసంబంధమైన ఆలయం యొక్క పాపపు మరకను శుద్ధీకరించే ప్రక్షాళన కార్యక్రమాన్ని నిర్వహించాడు. (లేవీయకాండము 16వ అధ్యాయం, 23:26-32 చూడండి)
హెబ్రీయులకు 4:14, "ఆకాశమండలముగుండ వెళ్లిన దేవుని కుమారుడైన యేసు అను గొప్ప ప్రధానయాజకుడు మనకు ఉన్నాడు" అని చెప్పుచున్నది. ప్రస్తుతం, నేడు, క్రీస్తు పరలోక ప్రత్యక్ష గుడారంలో మీ ప్రధాన యాజకునిగా పనిచేస్తున్నాడు! ఆయన త్యాగ బలియాగం మరియు మీ హృదయంలో నుండి పాపాన్ని తొలగించే

ఆయన శక్తిపై మీ విశ్వాసం మిమ్మల్ని పరలోకానికి సిద్ధంగా ఉంచటానికి మరియు శాంతి సంతోషములతో నిండిన నిత్యజీవాన్ని పొందటానికి ఉద్దేశించబడినది!

## శుభవార్త!

మంచి చెడుల మధ్య – క్రీస్తుకు సాతానుడికి మధ్య మహా సంఘర్షణ నేడు జరుగుతోంది. ఈ పోరాటం యొక్క సాక్ష్యం మన సొంత హృదయాలతో సహా, మన ప్రపంచంలోని ప్రతిచోటా కనిపిస్తుంది. ప్రత్యక్ష గుడారం యొక్క సందేశం ఏమిటంటే, మీ పాపానికి ప్రాయశ్చిత్తమైన పవిత్రత, శుద్ధీకరణ మీ సొంత వ్యక్తిగత ఉత్తరవాది ద్వారానే జరుగుతుంది, మీ కొరకు మీ స్థానంలో మీకు బదులుగా సిలువపై బలియాగమైన యేసు ప్రభువు ద్వారా మీరు పవిత్రపరచబడటానికి ఒక మార్గం ఉంది. చూడండి, దేవుని పరలోకపు ఆలయం పర్యాటక ఆకర్షణ కాదు, ఇది మానవజాతికి మోక్షము కొరకు స్థాపించబడిన ప్రస్తుత కేంద్రం! అక్కడ నుండి ప్రభువు మిమ్మల్ని మరణం నుండి రక్షించడానికి ప్రస్తుతం చురుకుగా పనిచేస్తున్నాడు.




## ఇంకా మరింత తెలుసుకోవాలనుకుంటున్నారా?

"ముందే గీయబడిన దేవుని నమూనా – గుడారపు సేవ" అనే మా స్టడీ గైడ్ పత్రిక భూమ్మీద మరియు పరలోకములోని ప్రత్యక్ష గుడారము గురించి మరియు నీ కొరకు వాటి లోతైన, జీవితమును మార్చివేసే భావమును మీకందిస్తుంది. **Plans17.AFTV.in** అనే వెబ్‌సైట్‌ను దర్శించి డౌన్‌లోడ్ చేసుకోండి.

AMAZING FACTS
India
www.AFTV.in
Post Box No 51
Banjara Hills, Hyderabad 500034
+91 916 916 4480 | Bookstore.AFTV.in